# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 263 శుక్రవారం 12 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## ధాన్యం కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం

# వహించొద్దు



- రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదు
- రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్ కీలక ట్వీట్

హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. "ధాన్యం కొనుగోళ్లలో -మిగతా3లో


# ఆ ముగ్గురు ఎవరు?

- కాంగ్రెస్‌లో కొలిక్కిరాని టికెట్ల పంజాయితీ..
- హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం ఎంపీ టికెట్ల విషయమై పార్టీలో తీవ్ర పోటీ
- కాంగ్రెస్ హైకమాండ్ కూడా తర్జనభర్జన
- హైదరాబాద్ ఎంపీ స్థానంలో కూడా కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు
- అయితే, కొద్దిరోజులుగా హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సానియా మీర్జా పోటీ చేయనున్నారనే వార్తలు చక్కర్లు
- నేడు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం జరుగనుంది.
- పెండింగ్‌లో ఉన్న ఎంపీ టికెట్లపై చర్చించి ఖరారు చేయనున్న హైకమాండ్



ఢిల్లీ

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌లో అభ్యర్థుల ఎంపికపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం ఎంపీ టికెట్ల విషయమై పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ హైకమాండ్ కూడా తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు మరోసారి ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ సందర్భంగా రేవంత్ ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఇక, రేపు(శుక్రవారం) కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో లోక్‌సభ అభ్యర్థులకు సంబంధించి ఎంపిక ప్రక్రియ ఉండనుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ ఎంపీ టికెట్లపై చర్చించి ఖరారు చేయనున్నారు. ఇదిలా ఉండగా.. ఖమ్మం కాంగ్రెస్ టికెట్‌పై -మిగతా3లో



## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాం

- ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశాం
- దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోంది
- ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోంది
- తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోంది
- ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశాం : ప్రధాని మోదీ

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు



- మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు
- అయిదేళ్లే కాదు మరో పదేళ్లు రేవంత్ రెడ్డి సీఎంగా ఉంటారు
- తమ పార్టీలో గ్రూపులు లేవు
- అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నాం
- ఏక్‌నాథ్ షిండేలను సృష్టించిందే బీజేపీ పార్టీ
- కుల, మతాల మధ్య బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తుంది

నల్గొండ

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అయిదేళ్లే కాదు మరో పదేళు రేవంత్ రెడ్డి సీఎంగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరని స్పష్టం చేశారు. తమ పార్టీలో గ్రూపులు లేవని అన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే పనిచేస్తున్నామని చెప్పారు. ఏక్‌నాథ్ షిండేలను సృష్టించిందే బీజేపీ -మిగతా3లో

# కోర్టులో కవితకు చుక్కెదురు

- కవితను అరెస్ట్ చేసిన సీబీఐ
- సీబీఐ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ కవిత కోర్టును ఆశ్రయం
- జైల్లో ఉన్న నన్ను సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుంది?: కోర్టులో కవిత పిటిషన్
- తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్
- తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేసిందన్న కవిత
- కవిత తరపున పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది మోహిత్ రావు
- తనకు ఈ కేసు గురించి తెలియదన్న డ్యూటీ జడ్జి
- రేపు రెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచన



న్యూఢిల్లీ

తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జైల్లో ఉన్న తనను ఎలా అరెస్ట్ చేసిందంటూ అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరపున న్యాయవాది మోహిత్ రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని ఆయన కోర్టును కోరారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు రోజురోజుకీ రసవత్తరంగా మారుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌లు.. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలు.. బెయిల్ పిటిషన్‌లతో కేసు కీలక మలుపులు తిరుగుతోంది. తాజాగా లిక్కర్ కేసులో కవితకు చుక్కెదురైంది. లిక్కర్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ కవిత కోర్టును ఆశ్రయించారు. కవిత తరపున ఆమె లాయర్ మోహిత్ రావు.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసరంగా పిటిషన్ విచారించాలని కోరారు. ఎలాంటి నోటీసులు లేకుండా కవితను జైల్లో సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఇది అత్యవసరంగా విచారించాల్సిన పిటిషన్ -మిగతా3లో

## పీఓకే మాదే..



- ఒక్క అంగుళమూ కదలనివ్వం..
- పాకిస్తాన్‌కు చేతకాకపోతే మేము సిద్ధంగా ఉన్నాం
- 'పాకిస్తాన్ అసమర్థంగా ఉందని భావిస్తే.. ఉగ్రవాదాన్ని అంతం చేయటంలో సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది.
- భారత్‌లోకి ప్రవేశించి సరిహద్దులు దాటి తప్పించుకునే ఉగ్రవాదులను హతమార్చటంలో భారత్ వెనకడుగు వేయబోదు
- ఉగ్రవాదులు భారత దేశంలోని శాంతికి భంగం కలిగిస్తే.. మేము పాకిస్తాన్‌లోకి ప్రవేశించి మరీ ఉగ్రమూకలను మట్టుపెడతాం.
- రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు

# భర్తకు రూ.10 వేలు ఇవ్వాల్సిందే.. భార్యను ఆదేశించిన హైకోర్టు



**ముంబయి:** అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేడనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది. అయితే ఉద్యోగం లేకుండా తాను, పిల్లలను ఎలా చూసుకుంటుందో మహిళ వెల్లడించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం మహిళ తాను సంపాదిస్తున్న విషయాన్ని వివాదం చేయడం తగదని.. మహిళ తనకు ఉద్యోగం లేదని చూపించడానికి ఎలాంటి సాక్ష్యాలను సమర్పించలేదని జస్టిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అలాంటప్పుడు భర్తకు భరణం సమర్పించడంలో ఉన్న అభ్యంతరం ఏంటో మాజీ భార్య చెప్పాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న మాజీ భర్తకు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాల్సిన బాధ్యత భార్యపై ఉందని చెబుతూ కోర్టు తీర్పు వెలువరించింది.

# పీఓకే మాదే..



**ఢిల్లీ:** ఉగ్రవాదం విషయంలో పొరుగు దేశం పాకిస్తాన్‌పై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు పాకిస్తాన్‌కు చేతకాకపోతే.. భారత్ సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకానీ, ఉగ్రవాదంతో భారత్‌లో అస్థిర పరిచేందుకు ప్రయత్నాలు చేస్తే ఊరుకోబోమని పాక్‌ను హెచ్చరించారు. ఈ మేరకు జరాజ్‌నాథ్ సింగ్ గురువారం జాతీయ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'పాకిస్తాన్ అసమర్థంగా ఉందని భావిస్తే.. ఉగ్రవాదాన్ని అంతం చేయటంలో సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉంది. భారత్‌లోకి ప్రవేశించి సరిహద్దులు దాటి తప్పించుకునే ఉగ్రవాదులను హతమార్చటంలో భారత్ వెనకడుగు వేయబోదు. ఉగ్రవాదులు భారత దేశంలోని శాంతికి భంగం కలిగిస్తే.. మేము పాకిస్తాన్‌లోకి ప్రవేశించి మరీ ఉగ్రమూకలను మట్టుపెడతాం. భారత్ ఎట్టి పరిస్థితుల్లో ఏ ఇతర దేశంపై దాడి చేయదు. పొరుగు దేశంలోని భూభాగాన్ని అక్రమించుకోదు. కానీ, ఎవరైనా భారత్‌లోని శాంతికి భంగం కలిగిస్తే.. ఏమాత్రం ఊరుకోం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక.. ఇటీవల పాక్‌లో చోటుచేసుకుంటున్న ఉగ్రవాదుల మిస్టరీ హత్యల వెనక భారత్ హస్తం ఉన్నట్లు యూకేకు చెందిన 'దీ గార్డియన్' పత్రిక ఓ నివేదికను వెల్లడించిన విషయం తెలిసిందే. 2019 పుల్వామా దాడుల అనంతరం పాక్‌లోని ఉగ్రవాదులపై భారత్ దృష్టి పెట్టిందని.. ఈ విషయాన్ని ఇరుదేశాల ఇంటెలిజెన్స్ అధికారుల నుంచి సేకరించిన సమాచారం మేరకే ఈ నివేదిక విడుదల చేసినట్లు? గార్డియన్ పత్రిక వెల్లడించింది. గార్డియన్ పత్రిక ఆరోపణలపై భారత్ స్పందిస్తూ.. 'పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. టార్గెట్ హత్యలు చేయటం భారత విధానం కాదు' అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. అయితే రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. 'భారత్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. పాకిస్తాన్ దృఢమైన సంకల్పం, తమను తాము రక్షించుకునే సామర్థ్యాన్ని చరిత్ర ధృవీకరిస్తుంది' అని ఓ ప్రకటనలో పేర్కొంది

**చైనాకు రాజ్ నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్..**

దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొని ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్ పై దుష్ప్రచారం చేసేవారికి తగిన గుణపాఠం చెబుతామని చైనా, పాకిస్థాన్‌లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రధాని మోదీ అధికారంలో ఉండగా భారత దేశం నుంచి ఒక్క అంగుళం భూమినీ ఆక్రమించలేరని అన్నారు. ఉగ్రవాద భారాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాకిస్థాన్ భావిస్తే ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం సహకరించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు.

సంభాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి వేర్పాటువాదం, రాళ్ల దాడి వంటి ఘటనలు జరలేదని చెప్పారు. కశ్మీర్ ప్రశాంతంగా ఉందని, తమనూ కశ్మీర్‌లో భాగం చేయాలని పీఓకే ప్రజలు చెప్పే అవకాశం ఉందని రాజ్ నాథ్ వివరించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లను చైనా మార్చేసింది. ఇది తీవ్ర దుమారం రేపింది. పేర్లు మార్చినంత మాత్రానా చైనాకు ఒనగూరేది ఏమీ లేదని భారత మంత్రులు ఘాటుగా స్పందించారు. చైనా స్థలాల పేర్లను భారత్ మారిస్తే అవి భారత్‌గా మారతాయా అని రాజ్ నాథ్ సూటిగా ప్రశ్నించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరాగాంధీ హంతకుడి కుమారుడు పోటీ



మాజీ ప్రధాని ఇందిరా గాంధీని చంపిన హంతకుడి బంధువు వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇందిరా గాంధీని హత్య చేసిన ఇద్దరిలో ఒకరైన బీయాంత్ సింగ్ కొడుకు సరబ్‌జిత్ సింగ్ ఖల్సా.. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. 45 ఏళ్ల ఈయన 12 తరగతి చదువును మధ్యలోనే ఆపేశారు. గతంలోనూ పలు ఎన్నికల బరిలో నిలిచిన సరబ్‌జిత్.. ప్రతిసారి ఓటమినే చవిచూశారు. 2014, 2009లో, సరబ్‌జిత్ సింగ్ ఖల్సా వరుసగా ఫతేఘర్ సాహిబ్ (రిజర్వ్‌డ్) మరియు భటిండా స్థానాల నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విఫలమయ్యారు. అలాగే 2007లో జరిగిన పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో భదౌర్ స్థానం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2014లో ఎన్నికల అఫిడవిట్‌లో సరబ్‌జిత్ సింగ్ తన ఆస్తులను రూ. 3.5 కోట్లుగా ప్రకటించారు. 2019 ఎన్నికలలో,బహుజన్ సమాజ్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించాడు. కాగా.. సరబ్‌జీత్ తల్లి బిమల్ కౌర్ ఖల్సా 1989 సార్వత్రిక ఎన్నికల్లో రోపర్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. అదే ఎన్నికల్లో ఆయన తాత సుచాసింగ్ బఠిండా నుంచి విజయం సాధించారు. ఇక 1984 అక్టోబరు 31న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని ఆమె భద్రతా సిబ్బంది బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ తుపాకీతో కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఫరీద్‌కోట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ నుంచి మహమ్మద్ సాదిఖ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచిపున వాయవ్య ఢిల్లీ సిట్టింగ్ ఎంపీ, పంజాబీ జానపద, సినీ నేపథ్య గాయకుడు హన్స్‌రాజ్ హన్స్ పోటీ చేస్తున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ తరపున ప్రముఖ కమెడియన్ కరంజీత్ అనుమోల్ బరిలో నిలిచారు. . శిరోమణి అకాలీదళ్, కాంగ్రెస్ ఇంకా తమ అభ్యర్థులను ప్రకటించలేదు.

## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాం



**రిషికేష్:** విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

**దశాబ్దాల తర్వాత**

ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు.

**ఆధునిక రైఫిళ్లు**

సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు. ఫైటర్ ఫ్లైట్స్ అందజేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.

## కేరళలో ముస్లిం ఓట్లు.. 'గేమ్ చేంజర్'?



దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. 20 లోక్‌సభ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 26న ఓటింగ్ జరగనుంది. రాష్ట్రంలో 24 శాతమున్న ముస్లింల ఓటింగ్ సరళిపైనే అందరి దృష్టి నెలకొంది. ఇది ఎన్నిక ల్లో గేమ్ చేంజర్ కానున్నదననే మాట వినిపిస్తోంది. కేరళలోని 3.30 కోట్ల జనాభాలో ముస్లింల జనాభా 24 శాతం కాగా, క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందినవారు 17 శాతం ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ 19 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ కమలం వికసించలేకపోయింది. 2019లో ముస్లింలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు ఓటు వేశారు. అయితే సీఎం విజయన్ ఈ ట్రెండ్‌ను తిప్పికొట్టి 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముస్లిం ఓట్లను దక్కించుకున్నారు. ఈసారి కూడా ముస్లింల ఓటింగ్ సరళి నిర్ణయాత్మక అంశంగా మారనుంది. ఈ నేపథ్యంలో ముస్లిం సమాజాన్ని ప్రభావితం చేసేందుకు వామపక్షాలు, కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నాయనే వాదన వినిపిస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడో స్థానంలో నిలిచి, కేవలం 15.64 శాతం ఓట్లను మాత్రమే పొందగలిగింది. రాష్ట్రంలో అత్యధి కంగా 19 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో 47.48 శాతం ఓట్లను దక్కించుకుంది. అదే సమయంలో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్‌కు కేవలం ఒక్క సీటు మాత్రమే లభించగా, 36.29 శాతం ఓట్లు వచ్చాయి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎంల మధ్య గట్టి పోటీ ఉండనుంది. ఇదే సమయంలో బీజేపీ కూడా కొన్ని సీట్లు గెలవాలని ప్రయత్నిస్తోంది.

# అమిత్ షా బెంగాల్‌కి రండి.. అభిషేక్ సవాల్



**కొల్‌కత్తా, ఏప్రిల్ 11:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ బంపర్ ఆఫర్ ఇచ్చారు. డైమండ్ హార్బర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగాలని అమిత్ షా కు పిలుపు నిచ్చారు. పోని ఈ స్థానం నుంచి ఆయన పోటీ చేయకుంటే.. ఈడీ, సీబీఐ,ఎన్ఐఏ డైరెక్టర్లు అయినా ఇక్కడి నుంచి పోటీ చేయాలన్నారు. ఈ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచే అత్యుత్తమ బీజేపీ అభ్యర్థులు వీరేనని అభిషేక్ బెనర్జీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కొల్‌కొత్తలోని రాజ్‌భవన్ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం. ఈ దేశంలో ఏ వ్యక్తి అయినా... ఏ పార్టీ అయినా ఎక్కడి నుంచి అయినా పోటీ చేసే హక్కు ఉందన్నారు. అయితే ఈ లోక్‌సభ స్థానం నుంచి అభ్యర్థిని నిలపడంలో ఆ పార్టీ ఘోరంగా విఫలమైందని చెప్పారు. ఈ ఘటనతో బెంగాల్‌లో బీజేపీ పరిస్థితి ఎలా ఉందో ప్రస్ఫుటమవుతోందని తెలిపారు. అలాంటి బీజేపీ డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గంపై ఆరోపణలు గుప్పిస్తుందన్నారు. ఈ నియోజకవర్గం ప్రతిష్ట దిగజార్చేందుకే ప్రయత్నిస్తున్నారంటు బీజేపీ నేతలపై ఈ సందర్భంగా మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీల నేతలను ఈడీ, సీబీఐ, ఎన్ఐఏ సంస్థలతో బీజేపీ బెదిరింపులకు పాల్పడుతోందని అభిషేక్ ఆరోపించారు. అందులో తమ పార్టీ కూడా ఉందన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బెంగాల్‌లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందన్నారు. ఈ అంశంపై రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద్‌తోపాటు ఎన్నికల సంఘానికి లేఖ రాశామని.. అయినా ఫలితం లేదని ఈ సందర్భంగా ఆయన పెదవి విరిచారు. 2014 ఎన్నికల నాటి నుంచి ఈ డైమండ్ హార్బర్ లోక్ సభ స్థానం నుంచి వరుసగా అభిషేక్ బెనర్జీ గెలుస్తూ వస్తున్నారు. తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి అభిషేక్ బెనర్జీ స్వయానా మేనల్లుడు. అంతేకాదు ఆ పార్టీలో నెంబర్ 2 స్థానంలో అభిషేక్ బెనర్జీ ఉన్నారు. ఆ క్రమంలోనే మోదీ ప్రభుత్వంలోని నేతలు అభిషేక్ బెనర్జీని రాజకీయంగా టార్గెట్ చేస్తున్నారని తృణముల్ నేతలు వాదిస్తున్నారు.

## స్పీచ్ ఫాస్టింగ్ అంటే ఏమిటి? ఒక్క రోజులో ఏం జరుగుతుంది?



ఊరుకున్నంత ఉత్తమం లేదని మన పెద్దలు అంటుంటారు. అతిగా మాట్లాడటం వల్ల లేనిపోని సమస్యలు తలెత్తడమే కాకుండా మానసిక శక్తి బలహీనపడుతుంది. కొన్నిసార్లు అతిగా మాట్లాడటం పెద్దపెద్ద వివాదాలకు దారితీస్తుంది. మౌనం వహించడం ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రి కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ షౌనక్ అజింక్యా మౌనం గొప్పదనాన్ని వివరించారు. ఒక రోజంతా నిశ్శబ్దంగా ఉంటే అది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. 'స్పీచ్ ఫాస్టింగ్' గొంతులోని స్వర తంతువు (వాయిస్ రీడ్స్)లకు విశ్రాంతిని ఇస్తుంది. రోజంతా నిశ్శబ్దంగా ఉంటడం ఒత్తిడిని తగ్గిస్తుంది. అలసటను తొలగిస్తుంది. కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది. శరీరానికి విశ్రాంతినిస్తుంది. ప్రశాంతమైన నిద్రకు దోహదపడుతుంది. రోజంతా మౌనంగా లేదా అధికంగా మాట్లాడకుండా ఉండగలిగితే మానసిక స్వాంతనను పొందుతారు. ఇతరులు చెప్పేది శ్రద్ధగా వినగలుగుతారు. మౌనంగా ఉండడం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా మెరుగుపడతాయి. పలు మతాలలో మౌనవ్రతం అనేది భగవంతుడిని చేరుకునేందుకు ఒక మార్గంగా చెబుతారు. మౌనవ్రతం అంతర్గత బలాన్ని పెంచుతుంది. మనలోని అంతరంగాన్ని అర్థం చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. రోజంతా మౌనంగా ఉండటం వల్ల శరీరానికి విశ్రాంతి లభిస్తుందని డాక్టర్ అజింక్య తెలిపారు. స్వర తంతువులు, గొంతు కండరాలు, ముఖ కండరాలు రిలాక్స్ అవుతాయి. అధికసమయం మౌనంగా ఉండటం, గాఢమైన శ్వాస తీసుకోవడం వల్ల శరీరం రిలాక్స్ అవడమే కాకుండా రక్తపోటు అదుపులో ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. తక్కువగా మాట్లాడటం వల్ల మెదడుకు పదును పెట్టినట్లవుతుంది. అలాగే పరధ్యానం తొలగి, మరింత ఏకాగ్రత ఏర్పడుతుందని అజింక్య వివరించారు.

# కోర్టులో కవితకు చుక్కెదురు

-మొదటి పేజి తరువాయి

కాదని స్పెషల్ కోర్టు తెలిపింది. కవిత పిటిషన్‌పై విచారణను రేపటికి వాయిదా వేసింది. రెగ్యులర్‌గా లిక్కర్ కేసు విచారణ జరిపే కావేరి భవేజా కోర్టులోనే వాదనలు వినిపించాలని జడ్జి మనోజ్ కుమార్ స్పష్టం చేశారు. కాగా లిక్కర్ కేసులో నిందితురాలుగా ఉన్న కవిత ఇప్పటికే తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇదే కేసులో గతంలో హైదరాబాద్‌లో ఆమెను ప్రశ్నించింది. ఆ తర్వాత బీఐ ప్రత్యేక కోర్టు అనుమతితో ఈ నెల 6న తీహార్ జైలులో మరోసారి ప్రశ్నించింది. ఈ క్రమంలోనే నేడు అరెస్ట్ చేసింది. ఇవాళ కోర్టులకు సెలవు కావడంతో రేపు(శుక్రవారం) తీహార్ జైలు నుంచి కోర్టుకు కవితను తీసుకెళ్లనుంది. ఉదయం 10:30 కు కోర్టు ముందు ప్రవేశపెట్టనుంది. కవితను వారం రోజుల పోలీస్ కస్టడీకి కోరనుంది

**రిలీఫ్ ఇవ్వలేనన్న డ్యూటీ జడ్జి**

ఈరోజు రంజాన్ కావడంతో డ్యూటీ జడ్జి మనోజ్ కుమార్ ఉన్నారు. కవిత తరఫున రాణా, మోహిత్ రావులు వాదనలు వినిపించారు. అయితే ఈ కేసు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని జడ్జి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. తన ముందు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించిన విచారణ జరగలేదని తెలిపారు. కాబట్టి ఇందులో తాను ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని స్పష్టం చేశారు. రేపు ఉదయం పది గంటలకు



రెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. కాగా, కవితను గత నెల 15న ఈడీ హైదరాబాద్‌లోని ఆమె నివాసం నుంచి అరెస్ట్ చేశారు. ఢిల్లీ మద్యం కేసులో ఆమెను ఈడీ పది రోజుల పాటు విచారించింది. ఆ తర్వాత ఆమె తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇలాంటి సమయంలో సీబీఐ ఆమెను తమ కస్టడీలోకి తీసుకుంది.

**లిక్కర్ స్కాంలో ట్విస్ట్.. కవితను అరెస్ట్ చేసిన సీబీఐ**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఇప్పటి వరకు కవిత ఈడీ కస్టడీలో ఉండగా తాజాగా సీబీఐ తమ అదుపులోకి తీసుకుంది. కాగా లిక్కర్ స్కాంకు సంబంధించి ఇటీవల తీహార్‌లో జైలులోనే కవితను సీబీఐ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి కవిత కుట్ర చేశారని సీబీఐ ఆరోపిస్తుంది. బుచ్చిబాబు ఫోన్ నుంచి రికవరీ చేసిన వాట్సాప్ చాట్‌పై సీబీఐ దృష్టి పెట్టింది. వంద కోట్ల ముడుపుల చెల్లింపు తర్వాత కొనుగోలు చేసిన భూముల డాక్యుమెంట్‌లపై దర్యాప్తు చేస్తోంది. సౌత్ గ్రూపుకు ఆప్‌కు మధ్య కవిత దళారిగా వ్యవహరిస్తూ 100 కోట్ల ముడుపులు చెల్లించడంలో కీలకపాత్ర పోషించారని సీబీఐ అభియోగం మోపింది. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది. ఐపీసీ 120బి కింద కుట్ర కోణంలోనూ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కవితను అరెస్ట్ చేసినట్టు సీబీఐ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ తరలించారు. రేపు(శుక్రవారం) కోర్టు ముందు ప్రవేశపెట్టి తమ కస్టడీకి తీసుకోనున్నారు సీబీఐ అధికారులు. ఇక లిక్కర్ స్కాం కేసులో కవితను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని ఇటీవలే సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 16వ తేదీన విచారణ జరగనుంది. ఈ క్రమంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. ఇక, లిక్కర్ స్కాం కేసులో కవితను మార్చి 15వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం కవిత తీహార్ జైలులో ఈడీ కస్టడీలో ఉన్నారు.

# ఆ ముగ్గురు ఎవరు?

-మొదటి పేజి తరువాయి

సస్పెన్స్ కొనసాగుతోంది. ఖమ్మం పార్లమెంట్ టికెట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు మంత్రులలో టికెట్ దక్కించుకునేది ఎవరోననే చర్చ నడుస్తోంది. ఇక, ముగ్గురు మంత్రుల కుటుంబాలను కాదని కొత్తవారిపై అధిష్టానం దృష్టి సారించిందనే చర్చ కూడా పార్టీలో నడుస్తోంది. ఖమ్మంలో రేసులో రాయల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, కుసుమ కుమార్ ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.

ఇక, కరీంనగర్ సీటు కోసం ప్రవీణ్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పొన్నం ప్రభాకర్ కోసం హుస్నాబాద్ టికెట్‌ను ప్రవీణ్ రెడ్డి త్యాగం చేశారు. మరోవైపు.. కరీంనగర్ టికెట్ రేసులో వెలిచాల రాజేంద్ర రావు, ప్రవీణ్ రెడ్డి , తీన్మార్ మల్లన్న ఉన్నారు. వెలమ సామాజిక వర్గం పట్టున్న కరీంనగర్ సీటులో ఆ సామాజిక వర్గానికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలనే చర్చ పార్టీలో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ క్రమంలో తనకు టికెట్ ఇస్తారన్న హామీని నిలబెట్టుకోవాలని ప్రవీణ్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

మరోవైపు.. హైదరాబాద్ ఎంపీ స్థానంలో కూడా కాంగ్రెస్





ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే, కొద్దిరోజులుగా హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సానియా మీర్జా పోటీ చేయనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కానీ, దీనిపై కాంగ్రెస్ నేతలు మాత్రం ఎలాంటి కామెంట్స్ చేయలేదు. దీంతో, ఇక్కడ కూడా ఎవరు బరిలో నిలుస్తారనేది ఆసక్తికరంగానే మారింది.

## ధాన్యం కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం వహించొద్దు..



-మొదటి పేజి తరువాయి


ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన ఘటనపై సకాలంలో స్పందించి.. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించడం.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ గారికి నా అభినందనలు" అంటూ సీఎం ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను" అని రేవంత్ పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

## రాజేంద్రనగర్ దొంగతనం కేసులో ట్విస్ట్..

# ఇదంతా చేసింది ఎవరో తెలిస్తే...



**రంగారెడ్డి :** జిల్లాలోని రాజేంద్రనగర్‌లో పట్టపగలే దొంగలు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడ్డారనే వార్త తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో అసలు ట్విస్ట్‌ను పోలీసులు బయటపెట్టారు. అసలు దొంగతనమే జరగలేదనే విషయాన్ని పోలీసులు గుర్తించారు. ఇదంతా ఆ ఇంట్లోని యువతి ఆడిన డ్రామాగా నిర్ధారించారు. ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు పోగొట్టుకోవడంతో యువతి ఇంతటి డ్రామాకు తెరతీసినట్లు ఖాకీల విచారణలో బయటపడింది. యువతి చేసిన పనికి షాక్ అవడం కుటుంబ సభ్యుల వంతైంది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

రాజేంద్రనగర్‌లో ఉదయం 10 గంటలకే దుండగులు చోరీకి తెగపడినట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో యువతి వాష్‌రూమ్‌లోకి వెళ్లిన సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీర్వాలో నగదు, నగలను అపహరించారని, పట్టుకోబోయిన తనను తోసేసి పారిపోయారని సదరు యువతి పోలీసులకు చెప్పింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టాగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు పోగొట్టుకొని యువతి చోరీ డ్రామా క్రియేట్ చేసినట్లు గుర్తించారు. పథకం ప్రకారం ఆమె ఇంట్లో బీరువాలో ఉన్న బట్టలు, ఇతర వస్తువులను యువతి చిందరవందరగా పడేసింది. ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడిన యువతి రూ.25 వేలు పోగొట్టుకుని భయంతో డ్రామా క్రియేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే యువతి డ్రామాపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టపగలే దుండగుల చోరీ అని తెలిసి తీవ్ర భయాందోళనకు గురయ్యామని.. అయితే ఇదంతా ఉత్తిదే అని తెలిసి ఊపిరిపీల్చుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్:** నగరంలో డ్రగ్స్, గంజాయి వాడకాన్ని నిర్మూలించేందుకు పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ప్రధాన కూడళ్లు, చెక్‌పోస్టులు, పబ్బులు, క్లబ్బుల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. నిత్యం ఏదో ఒక చోట డ్రగ్స్, గంజాయి పట్టుబడుతూనే ఉన్నాయి తాజాగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో గురువారం భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీ నగర్ ఎస్‌వోటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు చేపట్టిన జాయింట్ ఆపరేషన్‌లో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టైంది. బాలాపూర్‌లో 24 గ్రాముల హెరాయిన్, మీర్‌పేట్‌లో 1.5 కేజీల ఓపీఎం, 5 కేజీల మేర పోపీస్ట్రా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరికొందరు పరారీలో ఉన్నారు. నిందితుల



నుంచి ఒక కంటైనర్, 8 బైక్స్, మొబైల్స్ సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని రాచకొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ నేత రఘునందన్‌రావుపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు



**హైదరాబాద్:** ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మోదీ ఫొటోలతో ముద్రించిన శ్రీరాముడి క్యాలెండర్లను ఓటర్లకు పంచుతున్నారంటూ బీజేపీ నేత రఘునందన్‌రావుపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన రఘునందన్‌రావును పోటీకి అనర్హుడిగా ప్రకటించాలని ఈసీని కాంగ్రెస్ నేతలు కోరారు. కాగా, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు గత నెల ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. పరుష పదజాలంతో మాట్లాడి.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేవంతు అంటే నా వంతు ఏంది అంటుండు..

**ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హాట్ కామెంట్స్**
**రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదు..**
**కానీ రాష్ట్రమంతా సెటిల్మెంట్లు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి**
**రేవంతూ, అంటే నా వంతు ఏంటి? అని అంటున్నాడని విమర్శ**
**రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదని వ్యాఖ్య**
**పాలనను గాలికి వదిలేసి వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపాటు**



హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలపై చేశారు. రేవంత్ మార్క్ పాలపై హాట్ కామెంట్స్ చేశారు. రేవంతు అంటే నా వంతు ఏంది అంటున్నడని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకి పోయిన వాళ్లు నీ వంతుకు రేటెంత రెడ్డి అని అడుగుతున్నారు. రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలీదు. కానీ, ఎక్కడ పడితే అక్కడ ఈ రాష్ట్రంలో సెటిల్మెంట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పాలన గాలికి వదిలేసి వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. అంతే కాదు కొద్ది రోజుల క్రితం కూడా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడానికి కొత్తగా 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే 'ఆర్' ట్యాక్స్ అమల్లో ఉన్నదని, తాను ఎందుకు సొంతంగా ట్యాక్స్ వసూలు చేయొద్దనే ఉద్దేశంతో ఓ మంత్రి 'బీ' ట్యాక్స్‌కు తెరలేపారన్నారు. కాంట్రాక్టర్ల నుంచి బిల్లులో 8-9 శాతం కమీషన్‌గా తీసుకుంటున్నారని చెప్పారు. ఈ విషయాన్ని కొందరు కాంట్రాక్టర్లు తమకు చెప్పారన్నారు. 'బీ ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ కాదు.. ఏం ట్యాక్సో నాకు తెలియదు. కొత్తగా వచ్చింది' అని పేర్కొన్నారు. మంత్రులపై సీఎంకు ఎంత పట్టు ఉన్నదో అర్థం అవుతున్నదన్నారు.

రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదు... కానీ ఎక్కడ పడితే అక్కడ ఈ రాష్ట్రంలో సెటిల్మెంట్లు జరుగుతున్నాయని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ... రేవంతూ, అంటే నా వంతు ఏంటి? అని అంటున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి దగ్గరకి పోయినవాళ్లు నీ వంతుకు రేటెంత రెడ్డి అని అడుగుతున్నారన్నారు. రేటెంత రెడ్డి రేట్ ఎవరు ఫిక్స్ చేస్తున్నారో తెలియదన్నారు. రాష్ట్రంలో ప్రతిచోట సెటిల్మెంట్లు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలనను గాలికి వదిలేసి వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడానికి కొత్తగా 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణలో 'ఆర్' ట్యాక్స్ అమల్లో ఉందని... ఇప్పుడు ఓ మంత్రి 'బీ' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

కాంట్రాక్టర్ల నుంచి బిల్లులో 8 నుంచి 9 శాతం కమీషన్‌గా తీసుకుంటున్నారన్నారు. ఈ విషయాన్ని కొందరు కాంట్రాక్టర్లు తమతో చెప్పారని వెల్లడించారు. 'బీ' ట్యాక్స్ అంటే భట్టి ట్యాక్స్ కాదని... ఏ ట్యాక్సో తనకు మాత్రం తెలియదన్నారు. కానీ ఈ ట్యాక్స్ మాత్రం కొత్తగా వచ్చిందన్నారు. మంత్రులపై ముఖ్యమంత్రికి ఎంత పట్టు ఉందో తనకు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు



-మొదటి పేజి తరువాయి

పార్టీ అని మండిపడ్డారు. కుల, మతాల మధ్య బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఈ మేరకు నల్లగొండలో గురువారం మీడియాతో మాట్లాడుతూ.. దళితున్ని ప్రతిపక్ష నేతగా సహించని పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబటారు. ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలీదన్న హరీష్‌రావు మాటల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌లో అయిదు గ్రూపులు ఉన్నాయని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అనడం తప్పని అన్నారు. బీఆర్ఎస్.. హరీష్ రావు, మహేశ్వర్‌రెడ్డి నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడాలని, కోమటిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వాన్ని పడగొడతామన్న మాటలు బంద్ చేయాలని అన్నారు. 'ప్రతిసారి మహేశ్వర్ రెడ్డి నా పేరు ప్రస్తావన తీసుకొస్తున్నారు. బండి సంజయ్‌ను దింపి కిషన్ రెడ్డిని ఎందుకు సీట్లో కూర్చోబెట్టారో మహేశ్వర్ రెడ్డికి తెలుసా?. 39 సీట్లకే పరిమితం చేసిన బీఆర్ఎస్ లీడర్లకు జ్ఞానోదయం కావట్లేదా?. ప్రతిపక్ష నేతలు విజ్ఞతతో మాట్లాడాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస? 14 సీట్లను గెలవబోతుంది' అని తెలిపారు.

## సంపాదకీయం

# అంతరిక్ష రంగంలో భారత్ ప్రగతి

అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 12న నిర్వహించబడుతుంది. యూరీ గగారిన్ అంతరిక్షంలోకి వెళ్ళిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుప బడుతుంది. అంతరిక్షంలోకి ప్రవేశించిన మొట్టమొదటి మానవుడిగా యూరీ గగారిన్ చరిత్రలో నిలిచిపోయారు. 1961 ఏప్రిల్ 12న వొస్టోక్ 1 విమానంలో అంతరిక్షయానం చేశారు. ఏప్రిల్ 12న గగారిన్ 108 నిమిషాల పాటు అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ పరిభ్రమించిన ఈ రోజునే.. అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అంతరిక్షయానం 50వ వార్షికోత్సవానికి కొన్ని రోజుల ముందు 2011, ఏప్రిల్ 1న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 65వ సెషన్‌లో ఈ దినోత్సవం జరుపుకోవాలని తీర్మాణం జరిగింది.1957, అక్టోబరు 4న స్పుట్నిక్ 1అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10న చంద్రునితో సహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. "విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా" అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ ను ఏర్పరచాడు. కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ – ×చీూంు లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ (×అఎఖుఅ చీఫ్ఆశీఖుశ్రీ ూఫ్వశ్రీశ్రీఱవ ూఎర్వఎ) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి...1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వివీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం – అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం – ఇది ప్రపంచ రికార్డు, 2017 – జిఎస్‌ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

# నిబద్ధత గల కమ్యూనిస్టు యోధుడు

భారత దేశంలో ప్రముఖ కమ్యూనిస్టు నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. విద్యార్థి సంఘం నేతగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానంలో తొలుత కాంగ్రెస్‌లోనే ఓనమాలు దిద్దుకున్నారు.అనంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించడంతో సీపీఐలో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనంతరం సీపీఎం ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారు. ఆ క్రమంలో ఆయన అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, మాలటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో చర్చలు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు దిగ్గజాలు మావోసేటుంగ్, చౌఎన్‌లైతోనూ పున్నయ్యకు సన్నిహిత సంబంధాలున్నాయి. 1952 నుంచి 1966 వరకు రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. కార్ల్‌మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడ్డ ఆయన జీవితాంతం రాజీ ఎరగని పోరాట యోధునిగా నిలిచి పోయారు. కామ్రేడ్ బసవ పున్నయ్య రేపల్లె మండం తూర్పుపాలెంలోని భూస్వామ్య కుటుంబంలో 1914 డిసెంబరు 14న జన్మించారు. తల్లిదండ్రులు చారుమతి, అప్పయ్యలకు జన్మించారు. భార్య జగదాంబ. ప్రారంభంలో సాంప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, బందరు నోబుల్ కళాశాలో ఇంటర్మీడియట్, గుంటూరు ఎ.సి. కాలేజీలో బి.ఎ.పూర్తి చేశారు. 1930లో దేశస్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన నాటి తరం నేతలతో కలిసి పనిచేసి అనుభవ్నా పంచుకున్నారు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని తాత్కాలికంగా రద్దు చేయటంతో అసంతృప్తి చెందిన బసవ పున్నయ్య భారతదేశ ప్రజ సమస్య సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న విశ్వాసంతో 1934 -35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరులో జరిగిన విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించి, సహ విద్యార్థులైన వై.వి.కృష్ణారావు, మాద నారాయణ స్వామి, మోటూరు హనుమంత రావు, లావు బాగంగాధర రావుతో కసి రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, అదే సమయంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా పనిచేశారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా బాధ్యతను స్వీకరించారు. 1943లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికైనారు.1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. ద్వితీయ మహాసభలో కేంద్ర కమీటికి ఎన్నికయ్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత సి.పి.ఐ.(ఎం) పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల పాటు తుదిశ్వాస విడిచే వరకూ కొనసాగారు.

మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు కట్టుబడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం విశిష్టమైన సేవందించారు. నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన మార్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత వ్యాప్తికి, భారతదేశ ప్రజ



విముక్తికి గణనీయమైన సేవలందించారు. తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. తెంగాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు మొదలైన ప్రముఖులతో పాటు కీలక పాత్రను పున్నయ్య పోషించారు. తెలంగాణ పోరాట నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆయుధాల కొనుగోలు, చేరవేతలో ప్రధాన బాధ్యత బసవ పున్నయ్యదే. సాయుధ పోరాటాన్ని విరమించి విప్లవ మార్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో పాటు బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర నిర్వహించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగణ్యులైన నాయకులో ఒకరుగా ఎదిగారు. రహస్య జీవనం సాగించిన సందర్భం, ప్రభుత్వం దమన కాండకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభవాల సాయంతో భారత దేశంలో విప్లవ సాధనకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ప్రారంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం విప్లవకర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ బసవ పున్నయ్య కీలక పాత్రధారి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరంగా తీవ్రస్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ అంశంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లో పాల్గొనేందుకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు. నాడు దేశంలోనూ, అంతర్జాతీయం గానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ బసవ పున్నయ్యకు వచ్చింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాతం పట్ల ప్రగాఢమైన నిబద్ధతతో కూడిన దేశభక్తి కామ్రేడ్ బసవ పున్నయ్యలో నిండుగా ఉంది. భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహాలను, ఎత్తుగడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచించారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించేవారు. భారత దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు. రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య రాజకీయ జీవితంలో ఆరేళ్లపాటు అజ్ఞాతవాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన్ను రెండుసార్లు జైల్లో పెట్టింది. ఈ . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించు కోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చనిపోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత పరమైన సూత్రీకరణల్లో క్రియాశీక పాత్ర నిర్వహించారు.

1990లో సోవియట్ యూనియన్ కుప్పకూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించ బడినా సడలని కమ్యూనిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు. మాకినేని నిరంతరం చదివేవారు, విస్తృతంగా రాసేవారు. కార్యకర్తలు, ఢిల్లీ కార్యాలయం సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసేవారు. అందుకే ఆయన్ను అందరూ ఎంతో అభిమానించే వారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు సైద్ధాంతిక, వ్యక్తిగత సమస్యపై చర్చించేందుకు అయన అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారు. బసవ పున్నయ్య గొప్ప ఉపన్యాసకులు. సునిశితమైన రచయితగా అనేక సిద్ధాంత పత్రాలను రచించారు. ఆయనలో మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాత పరిజ్ఞానంతో పాటు అంతర్జాతీయత, దేశభక్తి, తెలుగు జాతీయత కలగలిపి ఉండేవి. విప్లవోద్యమం కోసం కామ్రేడ్స్ సుందరయ్య, రాజేశ్వరరావు మున్నగు వారితో సహా, తమ వ్యక్తిగత ఆస్తులను అమ్మి పార్టీకి ఇచ్చినవారిలో కామ్రేడ్ బసవ పున్నయ్య ఒకరు. కామ్రేడ్ బసవ పున్నయ్య ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాయంలో పార్టీ పనిలో ఉంటూనే 1992 ఏప్రిల్ 12వతేది సాయత్రం అకస్మాత్తుగా మరణించారు.

# ప్రతిష్ఠలకు పాకులాడని నేత

ఎటువంటి కుటుంబపరమైన పూర్వరంగం లేకుండా కేవలం తన నిబద్ధత కారణంగా ఎటువంటి ప్రయత్నం చేయకుండానే అత్యున్నత పదవులు అధిష్టించి దేశాభివృద్ధి దిశనే మార్చివేసిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోగల అరుదైన విలక్షణ నేత డా. మన్మోహన్ సింగ్. రాజ్యసభ సభ్యునిగా 33 సంవత్సరాల అనుబంధం గత వారమే ముగించుకున్న ఆయన ఎదగడం ఒక విచిత్రమే అని చెప్పాలి. 'మౌనముని'గా, ఆయన ప్రభుత్వంలో అసలైన అధికార కేంద్రం సోనియా గాంధీ అని విధంగా మీడియా దృష్టిలో అవహేళనకు గురైన ఆయన 'నా పట్ల మీడియా కన్నా చరిత్ర ఎంతో కనికరం చూపింది' అంటూ తన గురించి ఎక్కువగా అపోహలు ప్రచారంలో ఉన్నాయని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. 'ప్రధాన మంత్రిగా నేను సిగ్గుపడే పని ఏదీ చేయలేదు' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో గత ఏడాది ఓ ప్రముఖ పాత్రికేయురాలు నీరజ చౌదరితో చెప్పగలడం దృఢమైన ఆయన వైఖరికి నిదర్శనం అని చెప్పవచ్చు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పశ్చిమ పంజాబ్‌లో బాగా వెనుకబడిన 'గా' అనే ఊరిలో జన్మించారు. ఉర్దూ పాఠశాలలో చదివేందుకు మైళ్ళ దూరం నడిచి వెళ్లేవారు. చదువుకునేందుకు విద్యుత్ లేక చమురు దీపాలతోనే చదువుకున్నారు. పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలతో చదువుకున్నారు. అయితే, మన దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన వారిలో ఆయనకున్నంత పరిపాలనానుభవం మరెవ్వరికీ లేదని చెప్పాలి. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారునిగా, రిజర్వు బ్యాంకు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక కార్యదర్శిగా, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా, యుజిసి చైర్మన్‌గా.. ఈ విధమైన అనుభవం గల రాజకీయనేతలు ఎవ్వరూ లేరు. పైగా, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలలో కూడా పని చేశారు. నిటారుగా నిలబడి కూలిపోయే చెట్టులా కాకుండా తుఫాను వచ్చినప్పుడు వంగిపోయే గడ్డితో ఆయనను పోల్చవచ్చు.

ఆయన ప్రధానిగా పదేళ్ల పాటు నిలదొక్కుకోవడానికి అది కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. ప్రధానిగా ఒకవైపు సోనియా గాంధీకి తగు మర్యాద ఇస్తుండటమే కాకుండా, ఇప్పటి వరకు తాను 'సర్' అని పిలుస్తున్న ప్రణబ్ ముఖర్జీ వంటి సీనియర్ నేత మంత్రివర్గంలో కీలకంగా ఉండటం ఆయనకు ఇబ్బందికర అంశమే. అయితే, అలా పిలవద్దని స్వయంగా ప్రణబ్ కోరడంతో విరమించుకున్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అప్పులు పుట్టక, రోజులు గడవడం కూడా కష్టంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలబెట్టే విధంగా చేయడానికి ఆయనను ప్రధాన కారకుడిగా చరిత్ర చెబుతుంది. ఈ ప్రయాణం లో పివి నరసింహారావు సైతం ఆయనకు కొండంత అండగా ఉంటూ కీలక భూమిక వహించారు. అయితే విచిత్రం ఏమిటంటే వీరిద్దరూ పదవులలోకి రాకముందు ఎప్పుడూ ఆర్థిక సంస్కరణల పట్ల విశ్వాసం ప్రకటించ లేదు. వాస్తవానికి రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే అటువంటి ఆలోచనలు చేశారు. అయితే అప్పటికే ఎన్నికలు సమీపించడంతో అమలు వాయిదా వేశారు. రాజీవ్ గాంధీ హత్యకారణంగా అనుకోకుండా ప్రధాని పదవి చేపట్టిన పివికి దివాళా స్థితిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చుకోవడం పెద్ద సవాల్‌గా మారింది. అందుకు ఓ ఆర్థిక నిపుణుడిని మంత్రిగా తీసుకోవాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా ముందు రోజు సాయంత్రం యుజిసి చైర్మన్‌గా ఉన్న మన్మోహన్ సింగ్ పేరును ఆయనకు సూచించారు. వెంటనే ఫోన్ చేసి మంత్రిగా ఆహ్వానించారు. ఈ లోగానే ఆర్థిక రంగంలో తేవలసిన మార్పులు గురించి ఓ జాబితా సిద్ధం చేసుకున్నారు.ఆర్థిక సంస్కరణలకు కాంగ్రెస్ మంత్రుల నుండే తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దానితో ఒకటి రెండు సార్లు మంత్రి పదవికి రాజీనామాకు సిద్ధపడ్డారు. అప్పుడు పివి పిలిచి 'నన్ను తిట్టలేక నిన్ను తిడుతున్నారు. మన పని మనం చేసుకుపోదాం' అంటూ నచ్చచెప్పారు. ప్రధాన మంత్రి పదవి కూడా అనూహ్యంగా లభించింది. 'ప్రమాదవశాత్తు ప్రధాని' అంటూ ఆయనవద్ద మీడియా సలహాదారునిగా పని చేసిన వ్యక్తే అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సోనియాగాంధీని తమ నాయకురాలిగా, అంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకున్నారు.

అయితే అందుకు సాంకేతిక అంశాలు అడ్డురావచ్చునే ప్రచారం జరగడంతో, ఆమె మన్మోహన్‌ను ఆ పదవికి ఎంచుకొని అందరినీ ఆశ్చర్య పరచారు. ప్రధాని అంటేనే రాజకీయ నేత అని అర్థం. కానీ ఇక్కడ ప్రభుత్వరాజకీయ వ్యవహారాలు సోనియా చూసుకొనే విధంగా, పాలనా వ్యవహారాలు మన్మోహన్ చూసుకొనే విధంగా ఓ అనధికార అవగాహనకు వచ్చారు. అప్పచెప్పిన పనిని నిబద్ధతతో చేస్తుడే ఆయన ధోరణి నచ్చే సోనియా ఆయనను ప్రధాని పదవికి ఎంపిక చేసారని చెప్పవచ్చు. 1998లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన సోనియా గాంధీ ఆయన నిబద్ధత పట్ల ఆకర్షితులై రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయనను నియమించారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2023లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ మీడియా సమావేశంలోకి చొరబడి చించివేయడం ప్రధానిగా ఆయనకు అత్యంత అవమానకరమైన క్షణాలని చెప్పవచ్చు. అందుకనే ఆయనను 'బలహీనుడైన' ప్రధానిగా ఇప్పటికీ చాలా మంది అభివర్ణిస్తున్నారు. అయితే అవసరమైనప్పుడు ఆయన తన రాజకీయ విజ్ఞతను, దృఢమైన పట్టుదలను ప్రదర్శించడం, రాజీనామాకు సైతం వెనుకాడకపోవడం మరచిపోలేము. ఈ సందర్భంగా భారత్ అమెరికా అణు ఒప్పందం సందర్భంగా ఆయన తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఈ ఒప్పందంపై యుపిఎ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు వ్యతిరేకత తెలపడంతో సోనియా గాంధీ కూడా మొదట్లో వ్యతిరేకించారు. ప్రభుత్వం పడిపోతుందని ఆమె భయపడ్డారు.ఈ విషయమై వామపక్షాలతో బిజెపి కూడా చేతులు కలిపింది. అయితే, ఈ ఒప్పందం కాదంటే ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని మన్మోహన్ చెప్పడంతో సోనియాకు ఒప్పుకొనక తప్పలేదు. అదే సమయంలో వామపక్షాలకు వ్యతిరేకంగా సమాజవాది పార్టీ నేతలను సంప్రదించి, వారి మద్దతును కూడదీసుకోవడంలో మన్మోహన్ చాణక్య నీతి ప్రదర్శించారు. దానితో సోనియా రాజకీయ సలహాదారుడు అహ్మద్ పటేల్ అసహనం వ్యక్తం చేశారు. 'ఎవ్వరీ డాక్టర్ కాంగ్రెస్ మిత్రపక్షాలను ఎంచుకొనే పని కూడా తన భుజాలపై వేసుకుంటున్నాడు' అంటూ ఓ విధమైన ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. ఈ అణు ఒప్పందంతోనే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాదులు ఏర్పడటం, అంతరిక్ష రంగంలో కూడా నేడు మనం అమెరికాతో భాగస్వామిగా ఉండటం సాధ్యమైనదని గ్రహించాలి. అందుకు నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో మన్మోహన్ ఏర్పర్చుకున్న వ్యక్తిగత సంబంధం కూడా ఎంతో తోడ్పడింది.

ఈ ఒప్పందం పట్ల మన దేశంలోనే కాకుండా అమెరికాలో సైతం తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. భారత్‌కు ఆ విధమైన గౌరవం ఇవ్వడాన్ని ప్రభుత్వంలో అనేక మంది వ్యతిరేకించారు. అందుకు బుష్ ఒకే మాట చెప్పారు. 'మన్మోహన్ చాలా మంచివారు. ఆయన ఏది కావాలంటే మనం అది చేద్దాం' అని స్పష్టం చేశారు. మన్మోహన్ కాకుండా మరెవ్వరు ప్రధానిగా ఉన్నా ఈ ఒప్పందం సాధ్యమయ్యేది కాదు. ఆర్థిక సంస్కరణల తర్వాత మన్మోహన్ సాధించిన మరో ఘనతగా దీనిని చెప్పవచ్చు. ఓ మేధావిగా, నిబద్ధత కలిగిన నేతగా ఆయన అంతర్జాతీయంగా కీర్తి పొందారు. కేవలం ఆయన వ్యక్తిత్వం కారణంగా అమెరికాతో అణు ఒప్పందం చేసుకో గలిగారు. తనపై వచ్చిన విమర్శల పట్ల స్పందించడం గాని, తాను సాధించిన విజయాల గురించి చెప్పుకోవడం గురించి గాని ఎప్పుడూ చేయరు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓ ప్రధాన మంత్రి తన పనితీరు కారణంగా ఎన్నికల్లో తన పార్టీకి విజయం చేకూర్చడం 2009లో మాత్రమే సాధ్యమైందని గమనించాలి. అయితే ఆయన ఏనాడూ ఆ విజయాన్ని తన ఘనతగా చెప్పుకోలేదు. చివరకు ఆయన ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ కూడా అటువంటి ప్రయత్నం చేయలేదు. ఆయన ఏనాడూ పేరు ప్రతిష్ఠలకు పాకులాడలేదు. తన ప్రభుత్వం విధానాలపై ప్రచారం కోసం ఆరాటపడలేదు. అవమానాలను, అభినందనలను ఒకే విధంగా స్వీకరించగల మహోన్నతమైన వ్యక్తిత్వం ప్రదర్శించారు. ఆర్థిక సంస్కరణల ద్వారా పారిశ్రామిక రంగం పెరిగేందుకు దోహదపడినా ఏనాడూ వారిని తన ఇంటివరకు రానీయలేదు. రెండోసారి ప్రధానిగా ఆయన ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా ఆ మచ్చలు ఆయనను తాకలేదు. అంతేకాకుకండా, చరిత్ర సృష్టించిన కొన్ని చట్టాలు ఆయన ప్రభుత్వం తీసుకు రాగలిగింది. భారత ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ఎంతగానో దోహదపడిన సమాచార హక్కు చట్టం ఆయన హయాంలోనే కార్యరూపం దాల్చింది. ఈ చట్టం కారణంగానే 75 ఏళ్లుగా ఏనాడూ పార్లమెంట్ ముందుకు రాని అనేక కీలక అంశాలు నేడు ప్రజల ముందుకు వస్తున్నాయి. అట్టడుగున ఉండే గిరిజన ప్రజల సాధికారికతకు ఎంతగానో తోడ్పడిన అటవీ హక్కుల చట్టం కూడా ఆయన ప్రభుత్వమే తీసుకొచ్చింది.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## యువకులకు ఉపాధి అవకాశాల అభివృద్దే ధ్యేయం

**గెలిచిన ఆరు నెలల్లో ప్రజా మద్దత్తుతో ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే మార్గం**

**ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ పునర్ ప్రారంభం**

**ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి సుభాష్ రాథోడ్**



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో:** వెనుకబడిన జిల్లా ఆదిలాబాద్ అభివృద్ధి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సుభాష్ రాథోడ్ పేర్కొన్నారు గురువారం రోజు ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ప్రచారం నిర్వహించారు. సిరికొండ మండలంలోనీ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి చేయడానికి పుష్కలమైన వనరులు ఉన్న గెలిచినా ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటిదాకా అభివృద్ధి చేయలేదని అన్నారు. ఇంకా ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవని అన్నారు. అత్యధికంగా బోథ్ లో గెలిచిన గోడం నగేష్ తాను సొంతంగా ఎం అభివృద్ధి చేసిండో ప్రజలకు, గిరిజన ఆదివాసీలకు తెలపాలని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. ఇప్పటిదాకా గెలిచిన నాయకుల అసమర్థత వల్ల ప్రజలు నిత్యం వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాతీయ వాదులు గెలవడం కోసం పార్టీలు మారే వారిని కాకుండా పేద ప్రజల కోసం ఒక్కసారి తనను గెలిపించాలని కోరారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన నిధుల పై ప్రణాళిక తయారు చేసి ఆరు నెలలో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెడతానని అన్నారు. కాంగ్రెస్ ను నమ్మి అసెంబ్లీ లో ఓటు వేస్తే ఆ పార్టీ ప్రజలను నట్టేట ముంచినది అన్నారు. మహిళకు రూపాయలు 2500, గ్యాస్ ధర రూ.500 అని చెప్పి ఇప్పటి దాక ఒక్క హామీ మాత్రమే అమలు చేసి మళ్ళీ 25 గ్యారేంటిలతో ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. రైతులకు ఎకరా రూ.15000 వేలు కౌలు రైతులకు ఇచ్చిన గ్యారంటీల పై ఏమైందని అన్నారు. గెలిచిన వెంటనే మొదటి సంతకం రైతు రుణ మాఫీ పై ఉంటుందని చెప్పిన రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఆదిలాబాద్ సిమెంట్ కర్మాగారం, ఆదిలాబాద్ వయ ఆర్మూర్ రైల్వే మార్గం తన వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఎందుకంటే గతంలో గోడం నగేష్ ఎంపిగా ఉన్న సంగతి మర్చిపోవద్దని, అప్పుడు రైల్వే ఎందుకు తీసుకారాలేదని అన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ రవీందర్ గౌడ్

**బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, సోలక్ పల్లి మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాగే కులమతాలకు భేదాభిప్రాయాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శివానగర్ మాజీ సర్పంచ్ పూజారి రాజు, మహేష్ గౌడ్, నర్సింలు, రాము, పొట్ట సుధకర్, రవీందర్, బండమీద శీను, శ్రీరాములు, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, సాజిత్, బాల్ రాజ్, మైనార్టీ సోదరులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెజిటేబుల్ మార్కెట్ ప్రారంభించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు చేసిన వెజిటేబుల్ మార్కెట్'ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవాడలో అన్నివేళలా కూరగాయలు దొరికేలా మార్కెట్ ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు సరసమైన ధరలలో అమ్మకాలు జరపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మార్కెట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రాజ్ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య, రాజ్ గోపాల్, రవితేజ, దిగంబర్, భాస్కర్, సతీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మెదక్ పార్లమెంటు పరిధి నియోజకవర్గాలలో ప్రముఖ ఈద్గాలలో ఇమామ్'ల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నీలం మధు ముదిరాజ్ చిట్కుల్ మరియు పటాన్ చేరు చిన్న వాగు పక్కన ఉన్న జామె మసీద్ ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో మత పెద్ద ఇమాంసాహెబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఈద్గాలోనే ఉన్న హజ్రత్ సయ్యద్ మురాద్ అలీ సాహెబ్ దర్గాలో నీలం మధు ముదిరాజ్ తో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లాహ.. దీవెనలు మధు ఉండాలని ప్రార్థించారు. ఐఎన్ టి యూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్వర్ పటేల్, లియాకత్ అలీ, మతీన్, ఆసిఫ్, ఇక్బాల్, బషీర్, పాష తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుని ఆతిథ్యం స్వీకరించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** అభిమాని ఆతిథ్యాన్ని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ స్వీకరించారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇస్నాపూర్ ముత్తంగి క్రాస్ రోడ్ కు చెందిన అభిమాని సోఫియన్ ఆహ్వానం మేరకు గురువారం మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అతని ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా అభిమాని కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షేర్ కుర్మా సేవించి, భోజనం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, అశోక్,ఎండీ మునీర్ ఉద్దీన్ ఎండి గౌస్ ఉద్దీన్, మదప్షల్ సోఫియాన్, సబీల్, షారుఖ్, సోహైల్, అహ్మద్, జహంగీర్, సమీర్, ఇమ్తియాజ్, నసీర్, యాసీన్, మజర్, సాబెర్, సక్లైన్ మోయిన్, అస్లాం, బాద్ షా తదితరులు ఉన్నారు.

## బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**వాస్తవ నేస్తం,కోదాడ:** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2000 మంది పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు నీటి ఎద్దడి నివారణకు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా బోరు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రంజాన్ మాసం మొత్తం పేదలకు అనేక సహాయ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా విద్యా, వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్ "రేస్"

### - కేమ్రాజ్ కల్లాలిలో కారు దిగిన కార్యకర్తలు



**వాస్తవ నేస్తం,జుక్కల్(ఆర్.సీ):** నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి, కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన రమేష్ దేశాయ్ తన గ్రామంలో గల పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. గ్రామానికి చెందిన పండరి, తులసి రామ్, గణేష్, నాగేష్, విజయ్, రాములు, మైలార్ శంకర్, నర్సింగ్, సతీష్, మారుతి మరి కొంతమంది యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## నేడు విశ్వగురు మహాత్మ బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన




**వాస్తవ నేస్తం,జుక్కల్(ఆర్.సీ):** లింగాయత్ మతస్థాపకుడు, లింగాయతుల కుల దైవంగా పిలువబడే బసవేశ్వరుని బసవన్న, బసవుడు, విశ్వ గురువుగా పిలుస్తారు. జుక్కల్ మండల కేంద్రంలోని లొంగన్ గ్రామంలో నేడు విశ్వ గురు బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలంతా కలిసి ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించాలని గ్రామ ప్రజలు తెలిపారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలు రెండు మున్సిపాలిటీల ప్రచార రథాలను పోతి రెడ్డిపల్లి లోని శివాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. పివిఆర్ ట్రస్టు ద్వారా పార్లమెంట్లోని నియోజకవర్గాల్లో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించాలన్న ఆలోచన గొప్పదన్నారు. పేద కుటుంబాలకు భారం పడొద్దని ఆలోచనతో నియోజకవర్గంలో రూ.1 కే ఫంక్షనల్ అందుబాటులోకి తెస్తామని చెప్పడం అభినందనీయం అన్నారు. పేదరిక నిర్మూలన కావాలంటే మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, మామిళ్ల రాజేందర్, విజేందర్ రెడ్డి, విఠల్, నాగరాజ్ గౌడ్, నర్సింలు, విష్ణు, విఠల్, చీల మల్లన్న, శ్రావణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదాం



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మహాత్మా జ్యోతి బా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం ,కుల ,మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయం అన్నారు . సామజిక న్యాయం ,కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మర్చి దాని స్థానంలో కుల ,మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యం అన్నారు. మళ్ళి బీజేపీ అధికారంలోకి వస్తే జరిగేది ఇదే నన్నారు .ప్రజలు చైతన్యంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీనీ ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, నాయకులు అశోక్, కృష్ణ రమేష్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నెలసరిలో వచ్చే నొప్పి వల్ల పిల్లలు పుట్టరా?



మహిళలు ఇంట్లో ఉంటారు వారికి ఏం టెన్షన్. హాయిగా తింటారు పడుకుంటారు అనే వారు చాలా మంది ఉన్నారు. కానీ ఒక ఆడపిల్లగా పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు ఆమెకు చాలా కర్తవ్యాలు ఉంటాయి. అందులోనూ చాలా ఆచారాలు కూడా ఉంటాయి. కొన్నింటిని ఆమె మాత్రమే భరించాలి. అందులో భాగంగానే ఏ మగవారు కూడా అనుభూతి చెందలేని కొన్ని సమస్యలు మహిళలకు మాత్రమే ఉంటాయి. నెలసరి, గర్భం, బాలింత, విదవరాలు వంటివి కేవలం అమ్మాయికి మాత్రమే సొంతం.ఇక నెలసరి వచ్చినా ఏది జరిగినా ఇంట్లో పనులు చేయకుండా ఉంటే ఆ ఇంట్లో ఏ పని ముందుకు సాగదు. మరి కొందరికి నెలసరి సమయంలో చాలా కడుపు నొప్పి వస్తుంటుంది. ఇలా కడుపు నొప్పి వస్తే పిల్లలు పుట్టరనే ఓ నమ్మకం కూడా ఉంది. మరి ఇది ఎంతవరకు కరెక్ట్. దీనిమీద వైద్యులు ఏమంటున్నారు అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. అయితే నెలసరి సమయంలో కడుపు నొప్పి ఎందుకు వస్తుంది? ఏ విధమైన నొప్పి అనే విషయాల మీద పిల్లలు పుడతారా? లేదా అనేది ఆధారపడి ఉంటుందట. నెలసరి మొదలైన దగ్గర నుంచి కడుపు నొప్పి ఉంటే అది కామన్ కడుపునొప్పి అంటున్నారు వైద్యులు. దీని వల్ల కడుపునొప్పి మాత్రలు కూడా వేసుకోవచ్చుట. దీని వల్ల పిల్లలు పుట్టరనే సమస్య లేదట. అయితే కొందరిలో 30-35 సంవత్సరాల మధ్యలో ఉన్నప్పుడు నెలసరిలో కడుపు నొప్పి వస్తే దీనికి కారణాలు వేరుగా ఉంటాయి. ఫైబ్రాయిడ్, ఎడినోమినేషియా, పీసీఓడీ, గర్భసంచి ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు మీ కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఇలాంటి సందర్భాలలో మాత్రమే పెగ్రెన్సీసీ విషయంలో కాస్త ఇబ్బంది ఉంటుందట. అందుకే సెకండరీ స్టేజ్ లో డాక్టర్ ను సంప్రదించి వారి సలహాలు సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వయసు పెరుగుతున్న కొద్ది పిల్లలు పుట్టే అవకాశం మరింత తగ్గుతుంటుంది కాబట్టి జాగ్రత్త మస్ట్ అంటారు నిపుణులు.

# ఈ ఆకు కూర ఎన్నో రోగాలకు దివ్యౌషధం



ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచివి. అదేవిధంగా కాలే కూడా ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఇందులో ఆరు రకాల విటమిన్లు మిలితమై ఉన్నాయి. విటమిన్ బీ6, విటమిన్ బీ 9, విటమిన్ బీ 2 విటమిన్ ఏ, సీ, కే లు పుష్కలంగా లభిస్తాయి. లింఫోసైట్స్, ఫాగోసైట్స్ అని పిలిచే తెల్ల రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది ఈ ఆకుకూర. ఇదొక క్యాబేజీ కుటుంబానికి చెందినది. ఒక కప్పు లేదా 21 గ్రాముల ముడి కాలేలో కార్బోహైడ్రేట్స్ ఒక గ్రాము, ఫైబర్ ఒక గ్రాము, విటమిన్ కె లు లభిస్తాయి.విటమిన్ సీ ఏకంగా కాలే నుంచి 22 శాతం పొందవచ్చు. మాంగనీస్ ఏ 6 శాతం, రిబోఫ్లావిన్ 5 శాతం, కాల్షియం 4 శాతం పొందవచ్చు. కాలే లోని కొన్ని పోషకాలు జీర్ణవ్యవస్థలోని పిత్త ఆమ్లాలను బంధిస్తాయట. రక్తప్రవాహంలో గ్రహించకుండా నిరోధిస్తాయి. దీనివల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీన్ని పౌడర్ చేసుకొని వాడినా కూడా మంచి ఫలితాలను ఇస్తుంది. 8 వారాలు ప్రతి రోజు 14 గ్రాముల కాలే పౌడర్ ను తీసుకుంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. రక్తపోటు, చక్కెర స్థాయిలు, బెల్లీ ఫ్యాట్ లు నియంత్రణలో ఉంటాయి. క్యాన్సర్ కణాలపై వ్యతిరేకంగా పోరాడుతుంది కాలే. సల్ఫోరాఫేన్ అనే కౌంపౌండ్ ఉంటుంది కాబట్టి క్యాన్సర్ కణాలను ఏర్పడకుండా చూస్తుంది. ఇండోల్-3- కార్బినోల్ కూడా ఉంటుంది. ఇది కూడా క్యాన్సర్ ను అడ్డుకుంటుంది. ఫైబర్ తో పాటు వాటర్ కంటెంట్ ఫుల్ గా ఉంటుంది. ఇవి జీర్ణక్రియను పెంచుతుంది. మలబద్ధకం, పొట్ట ఉబ్బరం, అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది కాలే. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం వంటివి ఉంటాయి కాబట్టి అనేక రకాల బెనిఫిట్స్ అందుతాయి.

# పాలకూర, టమాట తింటే కిడ్నీలో రాళ్లు పెరుగుతాయా?



ఆకుకూరలు, కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి వల్ల శరీరానికి ఎన్నో పోషకాలు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ అందుతాయి. తద్వార శరీరాన్ని వ్యాధుల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. కానీ కొందరు ఆకుపచ్చని కూరగాయల కంటే ఎక్కువ రెస్టారెంట్లు, హెూటల్స్ నుంచి ఆర్డర్స్ పెట్టుకొని ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. మోతాదు మించితే ప్రతి ఒక్క ఆహార పదార్థం కూడా విషమే అవుతుంది. మరో విషయం ఏంటంటే.. కొన్ని ఆహార పదార్థాలను విడి విడిగా తింటేనే మంచిది. మిక్సింగ్ చేసి తింటే ఇబ్బంది పెట్టే అవకాశం కూడా ఉంటుందట. ప్రతి కూరగాయల నుంచి శరీరానికి ఏదో ఒక రకమైన హెల్ప్ అందుతుంటుంది.కానీ కొన్ని కలిపి చేయడం వల్ల మాత్రం నెగిటివ్ ఫలితాలు వస్తుంటాయి. ఇందులో భాగంగా టమాట పాలకూరను కలిపి వండవద్దు అంటారు కొందరు. ఇలా మిక్స్ చేసి వండితే రాళ్లు అవుతాయని కూడా అంటారు. అంతేకాదు ఎగ్ కర్రీ వండినా అందులో టమాటాను కలపవద్దు అంటారు. మరి పాలకూర టమాట కలిపి వండడం వల్ల నిజంగానే ఏమైనా సమస్యలు వస్తాయా? ఓ సారి చదివేసేయండి. పాలకూర టమాట తినడం వల్ల ఎలాంటి నష్టం జరగదు అంటున్నారు నిపుణులు. ఆక్సలేట్స్ ఎక్కువగా ఉంటే కిడ్నీలో స్టోన్స్ వస్తాయి అంటారు నిపుణులు. అయితే పాలకూరలో ఈ ఆక్సలేట్స్ 750 మి.గ్రాములు ఉంటే.. టమాటోలో 150 మి. గ్రాముల ఆక్సలేట్స్ ఉంటాయి. అందుకే పాలకూర టమాట తింటే రాళ్లు వస్తాయి అంటారు. అయితే పాలకూర టమాట వండటం వల్ల 80 శాతం ఆక్సలేట్స్ నశిస్తాయట. కేవలం 40-50 శాతం మాత్రమే పేగుల్లోకి వెళ్తాయట. 60 శాతం విసర్జనలో వెళ్లిపోతాయి అంటారు నిపుణులు. రక్తం లోపలికి వెళ్లినా కూడా లివర్ హ్యాండిల్ చేసి అందులో 15 శాతం బ్లడ్ లోకి పంపిస్తుందట. మిగతా వాటిని మోషన్ ద్వారా బయటకు పంపిస్తుందట. ఈ మెకానిజం వల్లనే పాలకూర టమాట తిన్నా కూడా రాళ్లు రావు అంటున్నారు నిపుణులు. అందుకే స్టోన్స్ ఉన్న వారు అయినా లేని వారు అయినా కూడా ఈ పాలకూర టమాటాను తినవచ్చు.

# ఇది పిచ్చి మొక్క అనుకుంటున్నారా?



మన దేశంలో చాలా రకాల ఔషధ గుణాలు ఉన్న మొక్కలు ఉన్నాయి. ప్రకృతి ప్రసాదించిన ఈ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. కానీ తెలిసిన వారు మాత్రం ఉపయోగిస్తుంటారు. ఇక నాటు వైద్యం, ఆయుర్వేదం, ఇతర సంప్రదాయ వైద్య పద్ధతుల్లో ఈ మొక్కలనే ఉపయోగిస్తారు. ఇలాంటి వాటిలో ముఖ్యమైనది గుంటగలగర మొక్క. పొలం గట్టున, నీటి కాలువల పక్కన ఉండే ఈ మొక్కకు చిన్నగా తెల్లని పూలు వస్తాయి. దీన్ని భృంగరాజ్ అని పిలుస్తారు కూడా. ఈ ఆకులతో తయారు చేసిన నూనెతో జుట్టు రాలడం అరికట్టవచ్చు. ఒత్తుగా, నల్లగా పెరగడానికి కూడా ఉపయోగపడుతుంది ఈ మొక్క. ఇందులో విటమిన్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకు రసం మొఖం ముడతలకు, మచ్చలకు, వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. నూనెలతో కలిపి పొడిగా చేసి చర్మ వ్యాధులు, అలెర్జీలకు చికిత్సగా ఉపయోగించవచ్చును. అందుకే ఈ ఆకులకు, పొడికి ఫుల్ డిమాండ్ ఉంటుంది. శరీరం మొత్తానికి ఈ ఆకు మేలు చేస్తుంది. కాలేయం.. గుంటగలగర ఆకు లివర్ టానిక్ గా పనిచేయడంలో ముందుంటుంది. కాలేయ సంబంధిత సమస్యలను కూడా పోగొడుతుంది ఈ ఆకు. కాలేయ వ్యాపు, పచ్చకామెర్లు, ఫ్యాటీ లివర్ వ్యాధులను నయం చేస్తుంది. ఆకలి కూడా పెంచుతుంది. రోగనిరోధక శక్తి..ఈ ఆకును మూడు నుంచి నాలుగు నెలల పాటు తింటే రోగనిరోధక శక్తి అమాంతం పెరిగిపోతుంది. తేలికపాటి ఆహారం తిన్న తర్వాత రెండు సార్లు ప్రతి రోజు తినాలి. ఒక టీస్పూన్ భృంగరాజ్ చూర్ణాన్ని ఒక గ్లాసు పాలతో కలిపి సేవించవచ్చు. చర్మ సంబంధ వ్యాధులు కూడా తగ్గుతాయి. ఈ ఆకు నూనెను రాసుకోవడం వల్ల మొటిమలు తగ్గే ఆస్కారం కూడా ఉంటుంది

# రాత్రి భోజనం తర్వాత వాకింగ్ చేస్తున్నారా

నడక ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికీ తెలిసిందే. ఆరోగ్యంగా ఉండేందుకు చాలా మంది రన్నింగ్, బ్రిస్క్ వాకింగ్ చేస్తుంటారు. అలాగే రాత్రి భోజనం చేసిన వెంటనే పడుకోకుండా వాకింగ్ చేస్తూ ఉంటారు.అయితే రాత్రి భోజనం తర్వాత వేగంగా నడవాలా లేదా నెమ్మదిగా నడవాలా అనే చాలామంది మదిలో మెదిలే ప్రశ్న. రాత్రిపూట చాలామంది తరచుగా చూస్తూ ఉంటాం. రాత్రి భోజనం తర్వాత కొంత సమయం పాటు చల్లగాలికి నడిచి ఆ తర్వాత మెల్లిగా పడుకుంటారు. అయితే ఆహారం తిన్నాక నేరుగా పడుకునే వారు కొందరున్నారు. ఇలా చేయడం వల్ల ఫుడ్ సరిగా జీర్ణం కాదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత జీర్ణ సమస్యలు రావచ్చు. ఈ సమస్యను నివారించడానికి ఆహారం తిన్న తర్వాత తప్పనిసరిగా నడవాలి. అయితే మీరు ఎంతసేపు, ఏ వేగంతో నడవాలో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి 7 గంటలకే డిన్నర్ చేయాలని పలువురు ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రాత్రి భోజనం చేసిన వెంటనే వాకింగ్‌కి వెళ్లకండి. తిన్న తర్వాత కనీసం గంట సేపు గ్యాప్ ఇవ్వాలంటున్నారు. అలాగే రాత్రిపూట స్పీడ్ గా కాకుండా వీలైనంత నెమ్మదిగా నడవండి. రాత్రి భోజనం తర్వాత అరగంట నుంచి గంట వరకు సాధారణంగా నడవాలంటున్నారు. అలా కాకుండా వేగంగా నడవడం వల్ల కడుపులో నొప్పి వస్తుందట. 1. సులభంగా ఆహారం జీర్ణం.. రాత్రి భోజనం చేసిన తర్వాత అరగంట పాటు నడవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. అజీర్ణం, కడుపునొప్పి, గ్యాస్ వంటి సమస్యలు కూడా రావు. 2. మెటబాలిజం బూస్ట్.. రాత్రి భోజనం తర్వాత నడవడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. మీ బరువును అదుపులో ఉంచుతుంది. 3. రోగనిరోధక శక్తి.. రాత్రి భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేసే అలవాటు వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీని ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధుల నుంచి కూడా రక్షణ పొందుతారు. మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ నడవాలి.

4. ప్రశాంతమైన నిద్ర.. నడక వల్ల శరీరంలో ఎండార్ఫిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఈ హార్మోన్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, దీని వలన మంచి నిద్ర వస్తుంది.



## స్థానిక వార్తలు

# ఘనంగా 'ఈద్-ఉల్-ఫితర్'













నెల రోజులపాటు కఠోర ఉపవాసాలు, ఖురాన్ శ్లోకాలను ఆలపిస్తూ ప్రత్యేక తరావీ నమాజులు చేసిన జిల్లాలోని ముస్లింలు గురువారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను అత్యంత భక్తి ప్రపత్తుల నడుమ జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం ఆకాశంలో చంద్రవంక దర్శనం ఇవ్వడంతో రంజాన్ పర్వదిన వేడుకలకు సన్నద్ధమైన ముస్లింలు.. గురువారం తెల్లవారుజామున ఫజర్ నమాజ్‌తో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ప్రారంభించు కున్నారు. జిల్లాలోని ముస్లిం కుటుంబాలన్నీ వేకువజామునే నిద్ర లేచి ఇళ్లు, వాకిళ్లను శుభ్రం చేసుకుని తలంటు స్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి పాలు, సేమియా, డ్రైఫ్రూట్స్‌లతో ప్రత్యేక సేమియా వంటకాలను తయారు చేసుకొని బంధుమిత్రులకు పంచుతూ వేడుకలు చేసుకున్నారు. అనంతరం గ్రామాలు, పట్టణాల్లోని ఈద్గాలకు ముస్లింలు వెళ్లి మత గురువులు చేసిన ఖుద్బా ప్రసంగాలను ఆలకిస్తూ ప్రత్యేక నమాజులు ఆచరించారు. రంజాన్ పర్వదిన సందర్భంగా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


– వాస్తవ నేస్తం,నెట్ వర్క్







































# సూర్య కంగువ రిలీజ్ అనౌన్స్‌మెంట్ అప్పుడేనా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న చిత్రం కంగువ శివ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. కాగా ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలో సందడి చేస్తుందనే దానిపై నెలకొన్న డైలామాకు చెక్ పెడుతూ.. ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఏప్రిల్ 14న విడుదల తేదీపై క్లారిటీ రాబోతుందట. అంతేకాదు కంగువ టీం ఆగస్టు 22, సెప్టెంబర్ 12 తేదీలను పరిశీలిస్తుందన్న వార్తలు వస్తున్నాయి. మరి వీటిలో ఏదో ఒక తేదీలోనే వస్తుందా..? లేదంటే కొత్త డేట్ ఏదైనా ఫిక్స్ చేస్తారా.. అనేదానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది. మేకర్స్ అద్భుతాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. మీ వ్యక్తిగత స్క్రీన్లను మంటపెట్టించేందుకు రాబోతుంది.. అంటూ లాంఛ్ చేసిన %ఖుఅస్త్రబఋ ఎఋంవతీ%లో సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకులకు చూపించబోతున్నారని గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో భయపెట్టించడం ఖాయమని టీజర్ చెబుతోంది. ఇప్పటికే కంగువ పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నాడు. మరోవైపు బాబీడియోల్ ఉధిరన్‌గా రక్తంతో ఉన్న చేయి థ్రిల్లింగ్ లుక్‌లో కనిపిస్తూ గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాడు. ఈ చిత్రంలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా సందడి చేయనుంది. సూర్య కెరీర్‌లో అదిరిపోయే ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# ఓజీ దర్శకుడితో నాని కొత్త మూవీ

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ – జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అందుకే ఆ పని చేశాను తాప్సి!



ఇండియా వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్న నటి మనులలో ఒకరు అయినటువంటి తాప్సి రహస్యంగా తన ప్రియుడిని పెళ్లి చేసుకుంది అని ఓ వార్త వైరల్ అయిన విషయం మనకు తెలిసిందే. అందుకు సంబంధించి అనేక వార్తలు వైరల్ అవుతున్న ఈమె మాత్రం వాటిపై పెద్దగా స్పందించలేదు. ఇక తాజాగా తాప్సి తన పెళ్లి గురించి కొన్ని విషయాలను చెప్పుకొచ్చింది. నా పెళ్లి ని ప్రైవేట్ గా చేసుకోవాలనుకున్న కానీ రహస్యంగా కాదు. నా వైవాహిక జీవితాన్ని పబ్లిక్ లో పెట్టడం నాకు ఇష్టం లేదు. అందుకే నా పెళ్లి ఫోటోలు మరియు వీడియోలు సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేయలేదు అని తన రహస్య పెళ్లి గురించి ఈ బ్యూటీ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ఇది ఇలా ఉంటే ఈమె కొంత కాలం నుండి బ్యాట్మెంటన్ ప్లేయర్ మదియాస్ తో ప్రేమలో ఉంది. వీరిద్దరూ ప్రేమించుకుని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత మార్చి 22 వ తేదీన ఉదయపూర్ లో వివాహం చేసుకున్నారు. వీరి వివాహం కూడా అతి కొద్ద మంది సన్నిహితుల మధ్య జరిగింది. ఇక వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలు గాని వీడియోలు కానీ ఏవి బయటకు రాలేదు. వాటన్నింటిని తాప్సీనే బయటికి రాకుండా ఉంచినట్లు చెప్పుకొచ్చింది. మరి ఇన్ని రోజుల పాటు పెళ్లి విషయాన్ని తాప్సి బయటికి చెప్పలేదు. ఇప్పుడు ఆమె పెళ్లి చేసుకున్నట్లు చెప్పింది. మరి ఇకనైనా ఆమె పెళ్లికి సంబంధించిన ఫోటోలను వీడియోలను బయటకు విడుదల చేస్తుందేమో చూడాలి. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో అనేక సినిమాలు ఉన్నాయి. కొన్ని రోజుల క్రితమే ఈమె షారుక్ ఖాన్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన ఢంకి అనే సినిమాలో నటించి మంచి విజయాన్ని అందుకుంది.




# గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది

## స్టన్నింగ్‌గా గోపీచంద్ విశ్వం ఫస్ట్ స్ట్రైక్

టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ శ్రీను వైట్ల దర్శకత్వంలో నటిస్తున్న సినిమా గోపీచంద్ 32. ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దొండెపూరి పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశ్వం టైటిల్‌ను ఫైనల్ చేశారు. ముందుగా చెప్పినట్టుగానే ఫస్ట్ స్ట్రైక్‌ను లాంఛ్ చేశారు. తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ గూస్‌బంప్స్ తెప్పించే టైటిల్ ట్రాక్‌తో సాగే ఫస్ట్ స్ట్రైక్ గోపీచంద్‌ను నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ హిందీలో డైలాగ్ చెబుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు మ్యాచో స్టార్. ఈ సారి యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు శ్రీనువైట్ల. ప్రొడక్షన్ కార్యక్రమాల పూర్తయిన తర్వాత మరిన్ని అప్‌డేట్స్ షేర్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. గోపీచంద్ ఈ సారి ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనింగ్ రోల్‌తో రాబోతున్నట్టు ఫస్ట్ స్ట్రైక్‌తో అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా కావడంతో మంచి విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు మూవీ లవర్స్.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com